## సంభంధమైన కట్టడపురాయి నెం: 128.

# ప్రసవ నొప్పులలో యున్న ప్రపంచము

## (The World in Birth Pains)

రోమా 8:22-23. సృష్టియావత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచూ ప్రసవ వేదన పడుచున్నదని యెరుగుదుము. అంతే కాదు, ఆత్మయొక్క ప్రధమ ఫలములు ఎ నొందిన మనము కూడా దత్తపుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము ఎ కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము".

ఈ ఘడియ కొరకైన ప్రవచనాత్మకమైన వాక్యమును బట్టి మనము ఎంత కృతజ్ఞులమై యున్నామో, "మరియు ఇంత కంటే స్థిరమైన ప్రపచన వాక్యము మనకున్నది. తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటి గల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది, దానియందు మీరు లక్ష్యముంచిన యెడల మీకు మేలు". (2 పేతురు 1:19). మనము జీవంచుచున్న ఈ దినము యొక్క దేవుని ప్రవక్తయైన, బ్రదర్ బ్రెన్‌హాం మాటలను మనము ఇంకా ముందుకు విందాము: ప్రపంచము ఇప్పుడు ప్రసవ నొప్పులలో యున్నది. క్రొత్తది జన్మించునట్లుగా, పాతది తీసివేయబడవలసి యున్నది క్రొత్త జీవము నిచ్చుటకు గాను, విత్తనము సరిగ్గా క్రుళ్ళిపోవలసి యున్నది. (యోహాను 12:24).

ఎలా మొదటి ప్రపంచయుద్ధ కాలములో, ప్రసవనొప్పులు ఈ లోకమును తాడియున్నవో, ఆమె విపరీతమైన నొప్పిని కలిగియుండెను, కారణము వారు విషపు గాస్ను వాడియుండిరి, అది దరిదాపుగా ప్రపంచమును నాశనము చేస్తుంది. మరియు రెండవ ప్రపంచ యుద్ధకాలములో, ఆమెను మరొక అతిఖరినమైన నొప్పి తాకింది, వారు అణు బాంబులను, బ్లాక్ బస్టర్స్ను ఎ కలిగియుండిరి. ఆమె మరొక ప్రసవ నొప్పిని పడలేదు. ఈ దినమునయున్న మిసైల్స్ (అణు అగ్ని భాణములు), మరొక యుద్ధము ఆమెను అంతరిక్షములోనికి త్రోస్తుంది, ఏలయనగా ఇప్పుడు ఆమె విడుదల పొందుతుంది. అక్కడ ఒక క్రొత్త భూమి యుంటుంది (యెషయా

65:17-25), అక్కడ అదియుంటుందని బైబిలు చెప్పింది. ప్రతి ప్రవక్త యొక్క వర్తమానము క్రింద ఇశ్రాయేలు ఒక ప్రసవ నొప్పిని పొందింది.

ఏలయనగా వేదాంత పండితులు మరియు యాజకులు సంఘమును అంతా సంస్థ రూపములలోకి అమర్చగానే, ఈ ప్రవక్తలు రంగము మీదికి వస్తారు. ఈ ప్రవక్తలు, "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు", తో రంగము మీది వచ్చినప్పుడు, వారు సంఘములను కదిలించి వేస్తారు. ఆమె ఒక ప్రసవ నొప్పిని కలిగి యుంటుంది, చివరగా, సవార్త కుమారుని ఆమె విడుదల చేయు వరకు, ఆమె ప్రసవనొప్పులతో ముందుకు వెళ్ళింది, వాక్యము దాకికై అది శరీర ధారియైనది (యోహాను 1:1-3, 14),

కాబట్టి మరలా, సంఘము ఈ రోజున, కుమారుని విడుదల కొరకు, దేవుని కుమారుడు తిరిగి వచ్చుటకొరకు, ప్రసవ నొప్పులతో యున్నది. మన వేధాంత పండితులందరు మన మత క్రమములన్నియూ, మన సంఘశాఖలన్నియూ, తిన్నగా మన క్రింద కృళ్ళిపోయియున్నవి. కాబట్టి మనము ప్రసవనొప్పులలో యున్నాము, ఎల్లప్పుడు దేవుని నుండి వచ్చు ఒక వర్తమానము, సంఘమును భరించజాలని నొప్పులలోనికి త్రోసివేస్తుంది, కాని కొద్ది సమయము తరువాత, ఆమె ఒక వధువును విడుదల చేసుటోవుచున్నది. అది యేసుక్రీస్తును వధువునొద్దకు తెస్తుంది. గమనించండి, ఇప్పుడు యెషయ 13 వ అధ్యాయము, మనము 6వ వచనము నుండి. ప్రారంభిద్దాము: "యెహోవా దినము వచ్చుచున్నది ఘోషించుడి, అది ప్రళయము వలె సర్వశక్తుడుగు దేవుని యుద్ధనుండి వచ్చును". ఇక్కడ ఆరవ ముద్ర విప్పబడుటను చూడండి - తిన్నగా వెనుకకు 713 సం॥ క్రీస్తురాక మునుపు, ఆయన వచ్చి 2000సం॥ లైనది; అది దరిదాపుగా 2700 సం॥ల క్రితము, అరవ

ముద్ర అక్కడ వ్రేలాడుటను యెషయా చూస్తున్నాడు, మంచిది.

"అందుచేత బాహువులన్నియూ దుర్బలములగును, ప్రతివాని గుండె కరిగి పోవును", యేసు ఏమని చెప్పాడు, "అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును". (మత్తయి 24:12), మనుషులు భీతిచెంది కలవరపడతారు: సముద్ర తరంగముల ఘోష, (లూకా 21:25-28), చూడండి, మానవ హృదయం మూర్ఛిల్లుతుంది.

“జనులు విభ్రాంతి నొందుదురు. వేధనలు దుఃఖములు వారికి కలుగును ప్రసవవేదన పడుదాని వలె వారు వేధనపడెదరు ఒకరి నొకరు తేరిచూతురు. వారి ముఖములు జ్వాలలవలె ఎఱ్ఱబారును” దానిని ఇక్కడ గమనించండి. ఓ, వారి ముఖములు సిగ్గుపడును. దానిని మనము పట్టుకొందాము.

“యెహోవా దినము వచ్చుచున్నది ఘోషించుడి అది ప్రళయము వలె సర్వశక్తుడగు దేవుని నుంది వచ్చును. అందుచేత బాహువులన్నియూ దుర్భలములగును.

ప్రతి వాని గుండె కరిగిపోవును జనులు విభ్రాంతి నొందుదురు వేధనలు దుఃఖములు వారికి కలుగును. ప్రసవవేదన పడుదానివలె వారు వేధన పడెదరు. ఒకరి నొకరు తేరిచూతురు. వారి ముఖములు జ్వాలలు వలె ఎఱ్ఱబారును. యెహెూవా దినము వచ్చుచున్నది.

దేశమును పాడుచేయుటకును పాపులను బొత్తిగా దానిలో నుండకుండ నశింప చేయుటకును క్రూరమైన ఉగ్రత తోను ప్రచండమైన కోపముతోను ఆదివచ్చును. ఆకాశ నక్షత్రములును నక్షత్ర రాసులును తమ వెలుగు ప్రకాశింపనియ్యవు. ఉదయకాలమున సూర్యుని చీకటి కమ్మును చంద్రుడు ప్రకాశింపడు.

లోపల చెడుతనమును బట్టియు నేను వారిని శిక్షింపబోవుచున్నాను. అహంకారులు అతిశయమును మాన్పించెదను బలత్కారుల గర్వమును అణచివేసెదను” (యెషయా 13:6-11).

అక్కడ చూడండి సరిగ్గా ఖచ్చితముగా, యెషయా చూసిన దానినే యేసు మాట్లాడాడు. అదే ఏడవ ముద్ర బయలుపర్చును, శ్రమలతో భూమిని శుద్ధిచేయు చున్నాడు. అదే శ్రమల కాలము, అరవముద్ర. అవును, అతడు ప్రవక్తయై యున్నాడు, మరియు దేవుని యొక్క వాక్యము అతనికి తెలియపర్చబడింది. అది 2700 సం॥ క్రితము, నిజముగా, నేను సరిగ్గా దీనిని చెప్పుగోరుచున్నాను; ఇక్కడ యెషయ’ చెప్పినట్లుగా..... ప్రసవ వేదనపడు స్త్రీవలె. సృష్టిజంతయూ మూల్గుచున్నది (యోహాను 16:21-22). భూమి దానికై అది ప్రకృతి, తల్లి కాబోవుచున్న ఒక స్త్రీవలె, ఈ ప్రసవవేధన, ఈ మూరు?లు అంతా ఏమిటి? దానివైపు చూడండి. ఇక్కడ మాత్రమేకాదు, ప్రపంచమంతటా, అంతయూ కలుషితమైపోయింది. ప్రపంచము మరియు ప్రకృతి.....

దేవా, కనికరమును చూపుము. ప్రపంచమంతయూ ప్రసవ నొప్పులలోయున్నది. యెషయ చెప్పినట్లు ప్రపంచము, ప్రసవవేదన పడుచున్నది. విషయమేమిటి? ఆమె క్రొత్త ప్రజలకు, క్రొత్త ప్రపంచమును వెయ్యేండ్ల పాలన కొరకు తెచ్చుటకు ప్రయత్నము చేయుచున్నది, అక్కడ పాపమంతయూ శుద్ధిచేయబడుతుంది. క్రొత్త ప్రజలకు క్రొత్త ప్రపంచమును జన్మనిచ్చుటకు ప్రయత్నము చేయుచున్నది. వారు ఆమెను అపవిత్రపర్చరు, పాపముచేయరు. అది సత్యము, ఆమె ప్రసవ వేదనలోయున్నది. ఆకారణమును ఎబట్టియే మనము ప్రసవ వేదన పడుచున్నాము. క్రీస్తు, వధువును ముందుకు తెచ్చుటకు, సమస్తమూ మూల్గుచూ, ప్రసవవేధన పడుతున్నది. (రోమా 8:22-23), చూడండి, ఏదో సంభవించుటకు సమయమైయున్నది. ఆరవ తెగులు ఆమెను వెళ్ళనిస్తుంది.

సోదరుడా, భూకంపము బ్రద్దలవుతుంది. నక్షత్రములు కదిలిపోతాయిబీ అగ్ని పర్వతములు బద్దలవుతాయి, మరియు భూమి దాన్నికై అది నూతన పర్చబడుతుంది (ప్రకటన 6:12 - 7) క్రొత్త కొత్త అగ్ని పర్వతములు ముందుకు వస్తాయి (అదే భూమిలో ఉన్న లావా తె॥త॥ధారుడు) భూమి దానికై అది నూతనపర్చబడుతుంది (ప్రకటన 6:12-7), క్రొత్త లావా భూమికి మధ్యలో బ్రద్దలవుతుంది.....నేను మీకు చెపుతాను. ఒక ఉదయమున యేసు తన వధువుతో కలసి భూమి మీదకు వస్తాడు, అక్కడ దేవుని యొక్క పరదైసు యుంటుంది (ప్రకటన 19:11-16), ఓ, మై, వారి స్నేహితులతో, ప్రియులతో కలసి పాత యుద్ధయోదులు, అక్కడకు నడిచి వస్తారు. దూత గణములతో జాతీయగీతములు మధ్యాకాశమును నింపివేస్తాయి. “ఓ, భళా, నమ్మకమైన నా మంచి దాసుడా, హవ్వ పాపమునకు బంతిని త్రిప్పకముందే, అదిగో ఆ వెనుక, నీవు ఎ తప్పక కలిగియుండవలసిన, నీ కొరకు సిద్దపర్చబడిన నీ యజమానుని ఆనందములో పాలుపొందుము”. (మత్తయి 25:21). ఆమెన్. ‘అవును, ఆరవముద్ర ఏదో చేయబోవుచున్నది. అవునండి. నిజముగా మొత్తము ప్రపంచము, వెయ్యేండ్ల యుగము కొరకు మూల్గుతూ, నొప్పితో భాధపడుచున్నది.

అతి త్వరలో, అది ఆరవముద్ర కొరకు తెరవబడుటకు సమయమైయున్నది, ఆమెకు అది జరిగినపుడు, అయ్యో సమాప్తము! వధువు ఇది వరకే వెళ్ళిపోయినది. రాణి తన యొక్క స్థానమును తీసుకొనుటకు వెళ్ళిపోయింది. ఆమె ఇప్పుడు రాజుతో

వివాహోమైయున్నది. ఇది సంభవిస్తూయుండగా, ఇశ్రాయేలు లోని శేషము ముద్రించబడి వెళ్ళిపోవుటకు సిద్ధమవుతారు. (ప్రకటన 2:1-8), అప్పుడు ప్రకృతి వెళ్ళిపోతుంది. ఓ, ఎలాటి సమయము. (2)

మనము ఒక క్రొత్త భూమిని మరియు ఒక క్రొత్త ఆకాశమును కలిగి యుండబోవు చున్నామని, దేవుని ప్రవక్తల ద్వారా చెప్పబడియున్నది. దానికి మీరు లేఖనమును కోరినట్లైతే, అది ప్రకటన 21:1. యోహాను చెప్పాడు.

"అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని, మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను".

అది గతించిపోయినది. మనము క్రొత్త భూమిని కలిగియుండ వలసినట్లైతే, పాత భూమి మరియు క్రొత్త భూమి ఒకే సారి ఉండలేవు. లేక, క్రొత్త ప్రపంచము మరియు పాత ప్రపంచము ఒకసారి ఉండలేవు. రెండు ప్రపంచ క్రమములు ఒకే సారి అక్కడ ఉండలేవు.. 'ఇప్పుడు, క్రొత్త భూమిని పొందుటకు గాను, పాతది చనిపోవని యున్నది. ఇప్పుడు, పాతది చనిపోవలసి యున్నట్లైతే, అప్పుడు అది క్రొత్త దానికి జన్మనిచ్చుచున్నది. అన్నిటితో మొదటగా వైద్యుడు చేసే పని ఏమనగా, అతడు ఆ స్త్రీని కనిపెడుతూ యుంటారు. అది నొప్పులు వచ్చే సమయమేనా, ప్రసవ నొప్పులు, అతడు ఆ నొప్పులు ఎంత దగ్గరగా యున్నాయో, ఆ సమయమును లెక్కిస్తాడు. ఒక్కొక్క నొప్పి ఎంత ఉధృతంగా మారుతుందో లెక్కిస్తాడు. ఒకటి మరొకటి వచ్చుటకు ముందు నొప్పులు ఖదినముగా వుంటాయి. తరువాత వచ్చేది, ఇంకా ఖఠినముగా యుంటుంది, ఇంకా ఏకముగా దగ్గరవుతాయి, ఆ విధముగానే అతడు ఆ కేసును పరీక్షిస్తాడు. ప్రసవ నొప్పుల ద్వారా,

మంచిది. ప్రపంచము కొత్త ప్రపంచమునకు జన్మను ఇవ్వవలసినట్లైతే, భూమి మీద మనము కలిగియున్న కొన్ని ప్రసవ నొప్పులను మనము పరీక్షించుదాము, అప్పుడు అది ఏ దినమో. ఆమె ప్రసవ వేధనలో ఎంతదూరములో యున్నదో చూస్తాము. మొదటి ప్రపంచం యుద్ధము, గొప్ప ప్రసవ నొప్పులను కనపర్చింది. అది ఆమె వేధన పడుటలో, ప్రసవ నొప్పులలో అది మొదటి దానిని కనపర్చింది. ఏలయనగా ఆ సమయము ఆమెకు, బాంబులు, తుపాకులు, విషపు గాస్ తెచ్చింది. భూమి దానియొక్క మొదటి ప్రసవనొప్పుల గుండా వెళ్ళింది.

ఇప్పుడు మనము కనుగొన్నది, రెండవ ప్రపంచ యుద్ధమును మనము కలిగి యున్నాము, మరియు ఆమెనొప్పులు మరి ఎక్కువగా మారినాయి. భూమియొక్క ప్రసవనొప్పులు, కాలమంతటి గుండా ఎక్కువ ఖదినముగా అది మారింది. అణుబాంబు కాలములో, ఆమె దరిదాపుగా వదులుకొనవలసి యుండెను. ఏలయనగా అది ఒక పూర్తి పట్టణాన్ని నాశనము చేస్తుంది. అది మొదటి ప్రపంచయుద్ధము కంటె, మరెంతో ఎక్కువుగా యున్నది. భూమి యొక్క నాశనము, ఇప్పుడు, ఆమె విడుదల కాలము సమీపమైయున్నదని, ఆమె ఎరిగియున్నది. ఆ కారణమును బట్టియే ఆమె ఎంతో నరముల ఉద్రిక్తతతో, నిరుత్సాహముగా యున్నది, కారణమే మనగా అక్కడ హైడ్రోజన్ బాంబులు, గాలిలో ఎగిరే మిసైల్స్, ప్రపంచము నంతటిని నాశనము చేయును. అది ఎంత చిన్నదైనను లెక్కకాదు, ఒక దేశము మరొక దేశమునకు భయపడుచున్నది. వారు ఆ మిసైల్స్‌ను కలిగినవారై, ప్రపంచములో వారు కోరిన ఏ స్థలము లోనైనా, వాటిని నక్షత్రముల ద్వారా నడిపించి నాశనము చేయగలమని వారు చెప్పుకొనుచున్నారు.

వారు చివరకు తమ్మును తాము నాశనము చేసికొను వరకు, ప్రజల యొక్క సైన్సు దేవుని యొక్క గొప్ప లేబరేటరీలో బ్రద్దలైనది. మనిషి తన్ను తాను నాశనము చేసికొనుటకు దేవుడు ఎల్లప్పుడు అతని జ్ఞానమును అనుమతిస్తున్నాడు. దేవుడు దేనిని నాశనము చేయుడు. మనిషి జ్ఞానము ద్వారా తన్ను తాను నాశనము చేసుకొనుచున్నాడు. ఆదిలో దేవుని యొక్క వాక్యమునకు బదులుగా, సాతాను జ్ఞాన మును తీసుకొని తన్ను నాశనము చేసికొన్నట్లుగా, తె?తే? దారుడు. ఇప్పుడు, ఆమె వదులుకొన వలసియున్నదని ఆమె ఎరుగును. ఆమె దానిని తట్టుకొనలేదు.

కాబట్టి, ఆమె యొక్క ప్రసవనొప్పులు ఎంత ఎక్కువుగా వున్నవనగా, ఆమె తప్పక వదులు కొనవలసియున్నదని ప్రపంచము ఎరుగును. ఒక నూతన జన్మసమీపమై ఉండబొవు చున్నది. దానిని బట్టి నేను కృతజ్ఞుడను. దీనిని బట్టి నేను విసిగిపోయాను. ఇది మరణ స్థలమని, దుఃఖస్థలమని, అన్ని రకముల భేధములున్నవని ఎవరికైనా తెలుసు. ఆమె ఇచ్చి వేయవలసి యుచున్నదని, నాకు ఎంతో సంతోషము. కాలము సమీపమై యున్నదని నాకు సంతోషము. పూర్వము యోహాను చెప్పినట్లుగా, "ప్రభువైన యేసు, రమ్ము (ప్రకటన 22:16-17,201

ఇప్పుడు, నేను చెప్పియున్నట్లుగా, నిజముగా, నూతనజన్మను తెచ్చుటకు ఆమె తప్పకు క్రుళ్ళిపోవాలి. ఆమె దేనిలోనికి క్రుళ్ళిపోయిందో చూడండి. గమనించండి, నా సోదరులారా! ఆమె పూర్తిగా క్రుళ్ళిపోయింది. ఆమె రాజకీయములు మరియు విధానములు ఎంత క్రుళ్ళిపోవాలో అంతక్రుళ్ళిపోయినవి. ఆమె ప్రపంచ విధానములు, ఆమె రాజకీయములు, ఆమె మత రాజకీయములు, అది ఏమైయున్నప్పటికి, అక్కడ ఆమెలో ఒక్క ఆరోగ్యకరమైన ఎముక లేదు. మొత్తము అడుగు వరకు పుచ్చుపట్టి పోయింది. అక్కడ తప్పక ఏదో ఇచ్చివేయవలసి యున్నది. ఆమె తట్టుకొనలేదు. అమెరికాదేశములోని ప్రతి స్థలములో నీవు జార్జి వాషింగ్‌టన్‌ను గాని లేక ఒక అబ్రహము లింకన్‌ను ఉంచినా, అది ఇంకనూ తిరిగి వెనుకకు రాలేదు. అది విమోచనకు అందనిది. ఏ ఒక్కటి మాత్రమే అక్కడ ఆమెకు సహాయపడగలదు, అది సృష్టికర్త యొక్క రాకడ. ఆమెన్.

ఆమె తప్పక దానిని వదులుకొన వలసియున్నదని ఆమె ఎరుగును. ఆమె వేధనతో మరియు కలవరముతాయున్నది. ఏమిచేయాలో ఒక్కరికి తెలియదు. ఒకరు ఇటు వైపు చూస్తున్నారు. ఒకరు అటు వైపు చూస్తున్నారు. ఒకరు మరొకరిని గూర్చి భయపడు చున్నారు. మేము దీనిని నాశనము చేస్తామని ఒకరు ఏదో చేయుటకు ప్రయత్నము చేయుచున్నారు. ఒకరు మరొకరితో విభేదించి, ఇంకొకరిని శాశనము చేస్తారు. చివరకు, పాపిష్ఠులైన మనుషులు, వారి చేతులతో దానిని కలిగియున్నారు. వారు ఐదు నిమిషముల సమయములో మొత్తము ప్రపంచాన్ని నాశనము చేస్తారు. కాబట్టి ఆమె దానిని తట్టుకొనలేదని ఆమె ఎరుగును. ఆమె తట్టుకొనలేదని ప్రజలకు తెలుసు, అది సంభవించబోవుచున్నదని ప్రపంచమునకు తెలుసు.

ఏలయనగా, అది అలాగున యుంటుందని దేవుడు చెప్పియున్నాడు. "మొత్తము భూమి మరియు ఆకాశములు కాలిపోబోవుచున్నవి". అది మొత్తమును నూతనపర్చ బోవుచున్నది. ఆ ప్రకారము కొత్త ప్రపంచము జన్మిస్తుంది. దేవుడు దానిని ప్రవచించి యున్నాడు. (2 పేతురు 3:8-10). ఆమె క్రుళ్ళిపోయింది, ఆ విధానములన్నీ క్రుళ్ళిపోయినవి. క్రుళ్ళిపోవుటకు ఆమె తప్పక దానిని చేయవలసియున్నది. ఆకారణమును బట్టియే ఆమె ఎర్రని ముఖముతో, నరముల ఉద్రిక్తతతో చింతతో యున్నది. తీరము పైనుండి క్రిందవరకు, ప్రతి చోట భూకంపములు, చూడండి,

ఏమి చేయాలో వారికి అర్ధమగుటలేదు, ప్రజలు మేము దానిని వదిలిపెట్టాలా మేము దానిని వదిలి పెట్టాలా అని వ్రాస్తున్నారు. ఒక్కటి తప్ప, అక్కడ సురక్షితమైన స్థలము లేదు, అదే సజీవుడైన దేవుని కుమారుడు. దేవుడు చెప్పినంత నిశ్చయముగానే, దానికి బయటయున్న ఎ వారందరూ నశిస్తారు.

ఇక్కడ, ఈ సమయములో ఏమి సంభవించబోవుచున్నదో యేసయ్య మనకు ఖచ్చితముగా చెప్పియున్నాడు. మత్తయి 24 అ?లో ఆయన చెప్పాడు, సహజమైన సంఘము, ఆత్మ సంభంధమైన సంఘము, ఎంతో దగ్గరగా యుండి (గలతీ 4:21-31), సాధ్యమైతే ఏర్పర్చబడ్డ వారిని సహితము మోసపుచ్చునంత దగ్గరగా యుంటారు (మత్తయి 24:24). నోవహు దినములలో ఎలా జరిగియున్నదో, ఈ రోజున మనము చూస్తున్నట్లుగా, ఎలా వారు తినుచు, త్రాగుచు, పెండ్లి చేసికొనుచు, పెండ్లి కిచ్చుకొనుచూ, అనైతికముగా ప్రపంచమున్నది. (లూకా 17:26-30). బైబిలు, వైద్యుని గ్రంధము, అది సంభవించుట మనము చూడగా, మనకు తెలుసు జన్మ సమీపమై యున్నది. అది తప్పక జరగాలి. అవునండి. ఇప్పుడు, మనము దాని వైపు చూస్తాము, ఒక దేశముగా, ఒక దేశముగా కాదు, ఒక ప్రపంచముగా చూస్తాము.

ఇప్పుడు, ఇశ్రాయేలు, సంఘము, కొన్ని నిమిషములు వెనుకకు ఇశ్రాయేలుతో మనము ప్రారంభిద్దాము. భూమి మీదకు వచ్చిన ప్రతి ప్రవక్త క్రింద ఇశ్రాయేలు ప్రసవ నొప్పులు కలిగియున్నది. ఆమె ఆయన వర్తమానము నొద్ధ ప్రసవ నొప్పులను కలిగియున్నది. కారణము అది ఏమి చేసింది? ప్రవక్త వాక్యమును కలిగియున్నాడు. ఆమె ఎంతో కృళ్ళిపోయిన దానిని తయారుచేసి మానవ పరమైన సాంప్రదాయ ములను కలిగియుండగా, చివరకు ప్రవక్త ఆమె యొక్క పునాదినే కదిలించివేశాడు. ప్రతి ఒక్కరి చేత వారు ద్వేషించబడ్డారు. కాబట్టి, అందుచేత, దేవుడు ఒక ప్రవర్తను పంపినపుడు, సంఘమే దానికై అది ప్రసవ నొప్పులలోనికి వెళ్ళింది, కారణము, “దేవుని యొక్క వాక్యము ప్రవక్త యొద్దకే వస్తుంది. అతనికి మాత్రమే (ఆమోసు 4:6-7), అదే, ఆదినమునకు పలుకబడిన వాక్యము, ఆ యుగము ఎ లోని ప్రవక్త ద్వారా ప్రత్యక్ష పర్చబడుతుంది, ఎల్లప్పుడు అది అలాగునే యుండియున్నది. మరియు సంఘములు, వాక్యము చుట్టూ ఎన్నో మానవక్రమములను నిర్మించారు, చివరకు అతడు వచ్చినపుడు ఆమెను ఊపివేశాడు.

అది ఏమైయున్నది? తిరిగి వాక్యము నొద్దకు! తిరిగి జీవము నొద్దకు! మానవ పద్ధతులకు జీవము లేదు. దేవుని వాక్యము మాత్రమే జీవమును కలిగియున్నది (యోహాను 6:63) దాని చుట్టూ నిర్మించబడిన మానవ క్రమములో జీవము లేదు, జీవము నిచ్చునది వాక్యము మాత్రమే. ఎఆయన వర్తమానము మిగిలిన శేషమును తిరిగి వాక్యము లోనికి ఊపివేసింది. ఒక చిన్న గుంపుబయటకు వచ్చి దానిని నమ్ముతుంది. నోవహు కాలములో ఎనిమిది మంది మాత్రమే యున్నారు (అది 7:10-16). కాని, ఎలాగైనా, ఆ శేషమును ఆయన కదిలించాడు. మిగిలిన వారందరూ, ఊపివేయబడి నాశనమయ్యారు. (3)

ఇప్పుడు, ఆరవ ముద్ర యొక్క మూడంతల ఉద్దేశాన్ని మీరు గమనించాలని నేను కోరుచున్నాను. అక్కడ గుర్రముపై స్వారి చేయుచున్న వారి మూడంతల ఉద్దేశ్యము ఉన్నది. ఈ కార్యములన్నిటి యొక్క మూడంతల ఉద్ధేశ్యము అక్కడ యుండి యున్నది. అది మనకు తిరిగి మూడును మరియు ఏడును తెస్తుంది. ఏడు ముద్రలు, ఏడు తెగుళ్ళు, ఆ విధముగా.

ఇప్పుడు, ఆయన తన యొక్క వాక్యమును బయలు పర్చుటలో మూడు మరియు ఏడు, ఆయన యొక్క లెక్కలైయున్నవి. ఇప్పుడు మీరు గమనించండి, గుర్రము మీద స్వారీ చేయుచున్న అశ్వికుల వలె, అక్కడ మూడు గుర్రములు బయటకు వెళ్ళినాయి. వాటిలో ఒకటి తెల్లనిది, ఒకటి ఎర్రనిది, ఒకటి నల్లనిది. మరియు అప్పుడు నాల్గవ గుఱ్ఱములో, ఎందుకు అవన్నియూ ఒకటిగా కలగలుపయినాయి. చూడండి, ఒక మూడంతల ఉద్దేశ్యము.....

(ప్రకటన 6 అ.). ఇప్పుడు, మనము కనుగొనునదేమనగా, ఆరవ ముద్ర తెరవబడి యున్నది. అది మూడంతల ఉద్దేశ్యము కొరకైయున్నది. ఇప్పుడు, ఇక్కడ ఆ ఉద్దేశ్యములున్నవి. మొదటి సంగతి, (బుద్ధిలేని) నిద్రించుచున్న కన్యకలు శుద్ధీకరణ కొరకు శ్రమల కాలము గుండా వెళ్ళవలసియున్నది. (మత్తయి 25:1-13), ఆమె అవిశ్వాసమును బట్టి మరియు వర్తమానమును " తిరస్కరించినందుకు, ఆమె పాపముల కొరకు శుద్ధిచేయ బడవలసి యున్నది. ఇది ఆమెకు శ్రమల కాలములో జరుగుతుంది. అది ప్రకటన 7లో చుట్టివేయ బడుటను మనము చూస్తాము,

మరియు 7 ముద్రల మధ్య ఇక్కట, ఆమె శుద్ధిచేయబడి యున్నది, మరియు ఆమెకు తెల్లని వస్త్రములు ఇవ్వబడియున్నవి (ప్రకటన 7:13-17), ఇప్పుడు, ఆమె వధువు కాదు, అది సంఘ మైయున్నది.. ఈ శుద్ధమైన ప్రజలకు అవకాశము లేదు. బహుశా, వర్తమానమును స్వీకరించుటకు, ఈ అబద్ద ప్రవక్తల ద్వారా వారు గ్రుడ్డి వారుగా చేయబడ్డారు, వారికి అవకాశము దొరకలేదు, కాని వారు హృదయములో యధార్థముగా యున్నారు, దేవునికి వారి హృదయము తెలుసు, మరియు ఇక్కడ వారు ఈ సమయములో శుద్ధిచేయబడ్డారు.

మరొక శుద్ధిచేయు సమయాన్ని మీరు గమనిస్తారుబీ ఆమె ప్రోగైనపుడు, అది ఇశ్రాయేలునకై యున్నది. అది రెండవ భాగము (అంచె), శ్రమలకాలములో దేవుడు ఇశ్రాయేలును శుద్ధిచేస్తాడు. అక్కడ ప్రోగయ్యే కోట్లమందిలో, ఒక నిర్ణయించబడిన ఒక లక్షా నలుబది నాలుగువేల మంది, వారు కూడా శుద్ధిచేయబడతారు. (ప్రకటన 7:1-8బీ దానియేలు 12:1-3). దేవుడు ఇశ్రాయేలును శుద్ధిచేయుచున్నాడు. గమనించండి. అక్కడ భూమి అంతయూ శుద్ధి చేయబడవలసి యున్నది (ప్రకటన 6:12-17). అది ఎలాటి కార్యమనగా, చంద్రుడు, నక్షత్రములు, ప్రకృతి అంతయూ శుద్ధి చేయబడుతుంది (మత్తయి 24:29-31), అది ఏమిటో మీరుచూశారా? భూమి తన్ను తాను నూతన పర్చుకొంటుంది, శుద్ధిచేయబడుతుంది, వెయ్యేండ్ల పాలనకు సిద్ధమవుతుంది. వెయ్యేండ్ల పాలనపైకి వచ్చుచున్నది. చూడండి, దానిలో మురికిని కలిగిన ఏదైనను, ఆరవ ముద్రలో శుద్ధిచేయబడుతుంది.

ఇప్పుడు, ఈ ఏడవ ముద్ర విప్పబడుటను మీరు చూస్తారా, అది కూడా మూడంతల మర్మమును కలిగియున్నది. ఇది మాట్లాడుతుంది, అది పలుకబడి యున్నది. అది ఏడు ఉరుముల యొక్క మర్మమైయున్నది (ప్రకటన 10:1-7). పరలోకములోని ఏడు ఉరుములు, ఈ మర్మమును విప్పుతాయి. అది తిన్నగా యేసు యొక్క రాకడ సమయములోయైయున్నది. ఏలయనగా, ఆయన ఎప్పుడు వస్తాడో ఎవరికీ తెలియదని యేసు చెప్పాడు. (మత్తయి 24:36), (4)

ఇప్పుడు, మనకు తెలుసు, మనము జాగ్రత్త కలిగియున్నాము. భూమి కొన్ని గొప్ప ప్రసవనొప్పుల గుండా వెళ్ళియున్నది. మరియు సంఘము కొన్ని ప్రసవనొప్పుల గుండా వెళ్ళుచున్నది. ప్రవక్తలలో ప్రతి ఒక్కరూ, వారు లోకము లోనికి వచ్చినప్పుడు,

అది సంఘమునకు ఒక ప్రసవ నొప్పియై యున్నది. ప్రపంచము మొదటి ప్రపంచ యుద్ధము గుండా వెళ్ళియున్నది. రెండవ ప్రపంచయుద్ధము గుండా వెళ్ళియున్నది, మరియు ఇప్పుడు, మూడవ ప్రపంచ యుద్ధమునకు సిద్ధమగుచున్నది. అది మరలా ప్రసవ నొప్పులై యున్నవి. కాని అక్కడ ఒక్కరే శాంతిని తేగలరు, అదే క్రీస్తుయై యున్నాడు. (5)

ఇప్పుడు, మొదటి ప్రపంచ యుద్ధము, రెండవ ప్రపంచయుద్ధము, మరియు ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధము కొరకు మనము సిద్ధమయ్యాముబీ ప్రతిచోట కుతకుతలాడు చున్నది. (ఉడికి పోవుచున్నది. తె. త.దారుడు), అది ఏమిటి? మెస్సీయా కొరకు కనిపెట్టుచు ఇశ్రాయేలు జన్మ భూమిలో యున్నది, అన్యసంఘము, లూథర్, వెస్లీ, మరియు ఇప్పుడు పెంతికొస్తు యుగము నులివెచ్చగా మారింది. యేసు ఆమెను బయటకు ఉమ్మివేశాడు. ఆయన వారిని బయటకు ఉమ్మివేయుచున్నాడు: తిన్నగా, పెంతికొస్తు యుగము (ప్రకటన 3:15-18) కాని సరిగ్గా అంతములో లోకము నాశనము చేయబడుటకు ముందు, యేసు అన్నాడు. సోదమదినములలో యున్నట్లుగా, మనుష్య కురుమారుని రాకడలోను యుండును (లూకా 17:26-30),

అదే అన్యసంఘము అదే మాదిరి శక్తిని పొందుతుంది అదేదూత అదే సాక్ష్యముని.. నిశ్చయముగా మీరు దానిని చూడగలరు అది ఎంత తేటగా యుండాలో అంతతేటగా యున్నది ఒక చిన్న బిడ్డ కూడా చూడగలదు (6)

ఒక్క నీటి బొట్టు పడకముందు, నోవహు ఓడలోనికి వెళ్ళాడు, సోదొమాను అగ్ని తాకక ముందు లోతు బయటకు వెళ్ళిపోయాడు. తండ్రీ, మేము నమ్ముతున్నాము, అణుశక్తి ఎన్నడైనా భూమిని ముక్కలు చేయకముందు. సంఘము వెళ్ళిపోతుంది (1థెస్స11:9-10, రోమా 5:8-9) ప్రభువా, మాకు ఎంతో సంతోషముగాయున్నది.

మేము పరలోకము వైపు చూడగలము, మరియు మనుష్యకుమారుడు, ఆయన సింహాసనము మీద నుండి లేచి ఆయన సంఘము ఎత్తుబడుట కొరకు వచ్చుట ప్రారంభించాడని, ఈ సమయములో ఆయన ప్రశస్తమైన పాదములు ఈ పాపిష్టి భూమిని తాకవని మాకు తెలుసు, ఏలయనగా రిబ్కా అబ్రహాము గృహమునకు

మరియు పొలము మధ్యలో ఒంటెల మీదనుండి ఆమె పెండ్లి కుమారుని కలుసుకొంది (ఆది 24:61-67) ఓదేవా, మరియు సంఘము ఆమె యొక్క పెండ్లికుమారుని మధ్యకాశములో కలుసుకొంటుంది. (1 థెస్స 4:13-17) ఓ ప్రభువా, మాకు సహాయము చేయుము. మా ఆత్మలలోనికి మాధుర్యమును ఇచ్చి, చెదును భేదమును మాలోనుండి తీసి వేయండి మరియు పరిశుద్ధాత్మతో మేము ఎంతో కరిగిపోవుదుము గాక (7)

నేను ఎల్లప్పుడు చెప్పాను, నోవహు దినములలో ఒక వర్షపు చుక్క పడకమునుపు బయట యున్నాడు (లూకా 17:26-30) అణుబాంబులు పడకమునుపు, సంఘము మహిమలో యుంటుంది. అది నిజము, అణుబాంబులు పడకమునుపు (8) ఇప్పుడు ఇది లోకమునకు మూడవదూత వర్తమానమైయున్నది. మూడవదూత

వర్తమానమనగా ఏమిటో మీకు తెలుసా, ఈ దినమున వెళ్ళుచున్న వర్తమానమై యున్నది. నీవు బైబిలు చదువు వాడవైతే ఇది ఎగురుచున్న మూడవదూత వర్తమానమై యున్నది. (ప్రకటన 8:13) మూడు శ్రమలు అక్కడ మొదటి ప్రపంచ యుద్ధ కాలములో దానిని వెంబడించినవి. రెండవది రెండవ ప్రపంచ యుద్ధకాలములో జరిగింది మనము ఇప్పుడు దేనిలోనికి వెళ్ళు చున్నామో, మంచిది మనము అంత్య యుగమునకు కట్టబడి యున్నాము. మీరు చూశారా మంచిది. మనము మార్గము మధ్యలో యున్నాము. దానియొక్క స్థానములో కుంటు చున్నాము. ఎంతకాలము ? నాకు తెలియదు; ఎవరికి తెలియదు (9)

Reference:

[1] "The Day This Scripture Is Fulfiled" (65-0219), par. 27-30

[2] "The Sixth Seal" (63-0323), par. 326-333, 352-359

3] "Birth Pains" (65-0124), par. 86-106

[4] "The Seventh Seal" (63-0324E), par 380-391

[5] "Who Do you say This is ? (64-1227), par. 59

[6] "The mark of the Beast and the Seal of God" (61-0217), par E-53

[7] "The Thyairean Church Age" (60-1208), par 7-9

[8] "Revelation Chapter 4, Part I" (60-1231), par.170

[9] "The Mark of the Beast" (54-0513), par 30-32.

Spiritual Building-Stone No. 45 (Updated 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

here's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli

(PO) Kuntamukkala, (Via) G.Konduru.

Krishna Dist, A.P,Pin -521 230. Cell: 7337055758